
నమస్తే తెలంగాణ
వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 31.0°
కనిష్ఠం 18.0°

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

సాగుకు .. సబ్సిడీ యంత్రాలు



- కర్షకులకు సర్కార్ సాయం..
- జిల్లాకు మొత్తం 141 ట్రాక్టర్ల కేటాయింపు
- పెద్దవి 136, చిన్నవి 5 ట్రాక్టర్లు
- ఒక్క ట్రాక్టర్‌కు రూ.3.50 లక్షల సబ్సిడీ
- మొత్తం రూ.8 కోట్లు మంజూరు
- వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యం
- వారం రోజుల్లో దరఖాస్తుల ప్రక్రియకు శ్రీకారం
- గత ఏడాదికంటే రెండింతలు పెరిగిన కేటాయింపులు

14



ప్రస్తుతం వ్యవసాయ పరంగా అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. యంత్రం లేకుండా సేద్యం చేయాలంటే సాధ్యపడటం లేదు. చిన్న పనులు మొదలు కొని పెద్ద పనుల వరకు సేద్యంలో యంత్రాలకు ప్రాధ్యాన్యత వచ్చింది. వ్యవసాయ పనులు చేసే మనుషుల తగ్గిపోవడంతో సేద్యంలో యంత్రాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. మారిన పరిస్థితులకనుగుణంగా ప్రభుత్వం కూడా అన్నదాతలకు అనువుగా మార్పులతో సహకారం అందిస్తుంది. గత ఏడాది కంటే.. ఈ ఏడాదిలో మరింత ఎక్కువ మందికి సబ్సిడీ ట్రాక్టర్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

–వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి



కేక్‌కట్ చేస్తున్న నిరంజన్‌రెడ్డి

2018 అభివృద్ధి సంవత్సరంగా
గుర్తింపు పొందాలి

- అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలి
- అవకాశాలు వినియోగిస్తూ కొత్త అంశాలపై దృష్టి పెట్టాలి
- అన్ని రంగాల్లోనూ జిల్లా పూర్తి స్థాయిలో అభివృద్ధి వైపు పయనిస్తుంది
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న నాయకులు

16

కొత్త సంవత్సరం..
భక్తి పారవశ్యం

- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- దర్శనానికి బారులు తీరిన భక్తులు
- భక్తజన సంద్రంగా మారిన పురవీధులు
- రథోత్సవాన్ని తలపించిన నూతన సంవత్సరం వేడుకలు
- రంగనాథస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

వివరాలు 9 లో..

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

SENIOR INTER

INTER SPECIAL MATHS - II A

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data ($\bar{x}$) = $\frac{\textit{sum of the observations}}{\textit{number of observations}}$

Mean of grouped (Discrete) data

($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data

($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ where

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M)

=$(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

= $l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean = $\frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median = $\frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean = $\frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median

= $\frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean = $\frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median

= $\frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data

= $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\textbf{Standard Deviation}}{\textbf{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean ($\bar{x}$) = $\frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean ($x_i - \bar{x}$) are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) = $\frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

= $\frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8}$ = 3.25

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

= $\frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11}$ = 2.45

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8}$ = 8

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ =

$\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ =

$\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8}$ = 24.25

standard deviation $\sigma = \sqrt{24.25}$ = 4.95

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100$ = 35

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100$ = 22.85

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20-30	30-40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. = $\frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

= $\frac{1}{50}(472)$ = 9.44

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance = $\sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201}$ = 14.18

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30}$ = 14

xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	fi x $(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30}$ = 45.8

Standard deviation $\sigma = \sqrt{45.8}$ = 6.77

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.



కొత్తకోటలో సీఎం కేసీఆర్ , ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నిరంతర విద్యుత్ సాధకుడు సీఎం కేసీఆర్

◆ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మదనాపురం : భారత దేశ చరిత్రలో వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను జనవరి 1నుంచి అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ హనుమాన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని 16 గ్రామాలలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి, చివరగా మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో కేసీఆర్,ఆల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పటాకులు కాల్చి రైతులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కో ఆర్డినేటర్ హనుమాన్‌రావు మాట్లాడుతూ జనవరి 1 నుంచి కర్షకుల కరెంట్ కష్టాలు తీరిపోతాయని అన్నారు. పంటకు నీటి అవసరాన్ని బట్టి విద్యుత్ వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. నిరంతర విద్యుత్ వల్ల గ్రామీణ ప్రాంతంలోకి కుటీర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుదని అశాభావం వ్యక్తం చేశారు.



మదనాపురం : సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రైతుల పాలిట కేసీఆర్ దేవుడు..

కొత్తకోట: రాష్ట్రంలో ఉండే రైతుల పట్ల సీఎం కేసీఆర్ దేవుడుగా ఉన్నాడని సీడీసీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు హనుమంత్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జేపీసీ శిబిరం దగ్గర తెలంగాణ ప్రభుత్వం రైతులకు నూతన సంవత్సర కానుకగా జనవరి 1 నుంచి 24 గంటల నాణ్యమైన కరెంట్‌ను ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పడే ఇబ్బందులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తిం చి ఇంతవరకు 9 గంటల కరెంట్‌ను ఇచ్చాడని ఇప్పుడు మరో మైలురాయి దాటి 24 గంటల కరెంట్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. మిషన్ కాకతీయ పేరుతో చెరువుల్లో నీటి సామార్థ్యాన్ని పెంచి రైతులకు ఇచ్చాడని అలాగే ఎరువులు, విత్తనాలు తదితర సంక్షేమ ఫలాలు రైతుల పట్ల ముఖ్యమంత్రి చేశారన్నారు. 24 గంటల కరెంట్‌ను ఇచ్చేందుకు కృషి చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కూడా ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ బాబురెడ్డి, వెంకట్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గుంతమల్లేష్, ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ వెంకటన్నగౌడ్, గ్రామాధ్యక్షుడు సత్యంయాదవ్, బాల కృష్ణ, శంకర్‌బాబు, చాంద్‌పాష, బాలస్వామి, వెంకటేష్, సాయిలు, కృష్ణ, శంకర్, విజయ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, మనోహర్, చిన్న, తాతయ్య, రాంచంద్రి, రాయుడు, నర్సింహ్మ, కురుమన్న, శ్రీనివాసులు, అశోక్, మహేందర్‌వహీద్, ఆనంద్‌రెడ్డి, వెంకటేష్, రాజురెడ్డి పాల్గొన్నారు.

రైతుక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

పెబ్బేరు, నమస్తే తెలంగాణ : తెలంగాణలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం 24గంటల విద్యుత్‌ను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అమలు చేయటం పట్ల సోమవారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామపరిధిలోని వ్యవసాయపొలాలను మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హరిశంకర్ నాయుడు బృందం సందర్శించారు. ప్రభుత్వనిర్ణయానికి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విశ్వరూపం, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు ముస్తాఖ్, మండల నాయకులు గోపాల్‌యాదవ్, గౌడనాయక్, పాపన్ననాయుడు, రాజుయాదవ్, శివ, రాము, పొప్పరి బీచుపల్లి, గొడుగు శాంతన్న, వేణుగోపాల్ పాల్గొన్నారు.



పెబ్బేరు : శేఖర్‌రెడ్డి పొలాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, తదితరులు



బుద్దారం ఆంజనేయ ఆలయం వద్ద పోటెత్తిన జనం

బుద్దారం గండికి పోటెత్తిన జనం

గోపాల్‌పేట : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండంలోని బుద్దారం శ్రీగండి ఆంజనేయస్వామి ఆలయానికి జనం పోటెత్తారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమీపంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది మండలంలో ఎంజీకేఎల్ఐ నీటితో చెరువులు, కుంటలు నిండాయి వాటి కింద రైతులు యాసంగి వరి పంటలు సాగు చేస్తున్నారు. పంటలు పుష్కలంగా పండి అందరు సుఖశాంతులతో జీవించాలని మొక్కుకున్నట్లు భక్తులు తెలిపారు.

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం



చెరువులోకి వెళ్తున్న నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి : నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శాయిన్‌పల్లిలో మోటర్ల సాయంతో ఊర చెరువులోకి ఎంజీకేఎల్ఐ నీటిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ శివారులోని ఊరచెరువులోకి నీరు పంపిణీ చేయడం కోసం సుమారు రూ.10లక్షలు వెచ్చించి ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు, పైప్‌లైన్లు వేయించి నీటిని చెరువులోకి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందని, అందుకోసమే డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచే 24 గంటల కరెంట్ సరఫరా చేయడం ప్రారంభించిందన్నారు. ఎంజీకేఎల్ఐ కాలువల ద్వారా వేల ఎకరాలకు నీరందించనున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజుల కిందటే జలవిజయయాత్ర చేసి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖ మంత్రి హరీశ్‌రావుకు అందించినట్లు తెలిపారు. మండలంలోని కొన్ని చెరువులకు ఎంజీకేఎల్ఐ నీరు అందలేదని, రాని గ్రామాలను గమనించి వాటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ ఊరచెరువు నిండితే వంద ఎకరాల ఆయకట్టు పారుతుందన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి రైతులకు ఎకరాకు రూ.8వేల పెట్టుబడి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, సర్పంచ్ దేమ్యానాయక్, ఎంపీటీసీ సత్యం, నాయకులు ఉన్నారు.

పెబ్బేరు

ntnews.com ntwanparthy.com



వీపనగండ్లలో కేక్ కట్ చేస్తున్న యువకులు



పెబ్బేరు: కేజీబీవీలో విద్యార్థులు కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పెబ్బేరు: నూతన సంవత్సర సంబురాలలో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థులు

ఉల్లాసంగా..ఉత్సాహంగా

- కోటి ఆశలతో కొత్త వత్సరానికి స్వాగతం
- కేరింతలు కొట్టిన యువత
- కేక్‌లు కట్‌చేసి అర్ధరాత్రి సంబురాలు
- ఆలయాలలో ప్రత్యేక పూజలు

పాన్‌గల్: పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కోటి ఆశలతో 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సోమవారం మండల ప్రజలు నూతన సంవత్సర సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు ఇంటిముందు ఉత్సాహంతో 2018 సంవత్సరం సంఖ్యతో ముగ్గులు వేసి దేవాలయాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రమైన ఎస్‌బీఐలో సిబ్బంది నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా క్రిష్టియన్ సోదరులు చర్చిలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీహెచ్ మేనేజర్ శ్రీనివాస్, సర్పంచు సురేఖలు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలు పండి అందరి జీవితాల్లో ఆనందం నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అక్కమ్మ ఆధ్వర్యంలో..

పెబ్బేరు,నమస్తే తెలంగాణ: రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకోసం అనేక సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని. విద్యార్థులు నూతనసంవత్సరం కొత్త స్ఫూర్తితో రాణించాలని సామాజిక కార్యకర్త, టీఆర్‌ఎస్ మండల నాయకురాలు మందఅక్కమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఆంగ్ల సంవత్సరాది సంబురాలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారిణి పద్మారెడ్డి అధ్యక్షతన విద్యార్థులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్ విజేయుడు,మెసెంజర్ గురువారెడ్డి విద్యార్థినిలు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల ప్రజలు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆదివారం రాత్రి 12గంటలు దాటగానే వీధుల గుండా కేరింతలు వేస్తూ ,యువకులు బైక్ లపై చక్కర్లు కొడుతూ, వీధుల్లో చిన్న పెద్ద తేడా లేకుండా డిజిటల్ సౌండ్ బాక్స్‌ల పాటలతో డ్యాన్స్‌లు చేస్తూ, కేక్‌లు కట్ చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున మహిళలు వాకిట్లో ముగ్గులు వేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సెలవుదినం కావడంతో ఇంటిల్లిపాది దేవాలయాలను దర్శించుకున్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో

ఉమ్మడి వీపనగండ్ల మండల ప్రజలకు ఎంపీపీ లావణ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారంఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. రామచంద్రారెడ్డిని, ఎంపీపీ లావణ్యను పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం రైతులకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణాప్రసాద్ యాదవ్, ఈవోఆర్డీ బద్రినాథ్, ఏపీవో అక్తర్ యూనీషాబేగం పాల్గొన్నారు.



వీపనగండ్ల: ఎంపీపీ లావణ్య ను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు



పాన్‌గల్: ఎస్‌బీఐలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

గోపల్ దిన్నె ఎంపీటీసీ స్థానానికి..

టీఆర్‌ఎస్ అభ్యర్థి నామినేషన్



గోపల్ దిన్నె ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

పాన్‌గల్: ఉమ్మడి మండలంలోని గోపల్‌దిన్నె ఎంపీటీసీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలలో పోటీ చేసేందుకు టీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి లక్ష్మీదేవమ్మ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆంజనేయులుకు నామినేషన్ పత్రాన్ని ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జడ్పీటీసీ రవి, సింగిల్‌విండో చైర్మన్ బూజల బాల్‌రెడ్డి సమక్షంలో అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీటీసీ ఖాజన్న గుండెపోటుతో ఆకాల మరణం చెందడం ఆటు కుటుంబానికి, పార్టీకి తీవ్ర లోటన్నారు. గ్రామాభివృద్ధికోసం ఆయన ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.అందులో భాగంగానే ఎంపీటీసీ స్థానానికి ఖాజన్న భార్య లక్ష్మీదేవమ్మను ఎన్నికల పోటీలో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాల వల్లే ఈ ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందన్నారు. గోపల్‌దిన్నె, పుల్లగరచర్ల గ్రామాల ప్రజలు టీఆర్‌ఎస్ బలరిచన అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు యూనిస్ఖాన్, టీఆర్‌ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రావుల నారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, రవిందర్‌రెడ్డి, రాంచందర్‌రావు, సాయిరాం, నర్సింహ్మా, రాంచం

బాలికపై లైంగిక దాడికి యత్నం



నిందితుడు మౌలాలి పాష

పాన్‌గల్: బాలికపై 50సంవత్సరాల వయస్సుపైబడి ఓ వ్యక్తి లైంగికదాడి యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మండలంలోని దవాజీపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మానవపాడు మండలం బోరెల్లి గ్రామానికి చెందిన మౌలాలి పాష ఇరవై ఏళ్ల క్రితం దవాజీపల్లి గ్రామానికి వచ్చి చికెన్ సెంటర్ వ్యాపారంతోపాటు నిత్యావసరాల దుకాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇంటి సమీపంలో ఓబాలిక నిత్యావసర సరుకులను కొనుక్కునేందుకు వచ్చిందని, మనస్సులో దుర్బుద్ధితో ఉన్న మౌలాలిపాష మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి ఇంట్లోకి పిలిపించుకున్నాడని, ఇదేక్రమంలో మైనర్ బాలికపై మౌలాలిపాష లైంగికదాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు.దీంతో బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ సురేందర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గోడపత్రిక విడుదల

వీపనగండ్ల: మత్స్యకార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 5న చేపట్టనున్న చలో శంషాబాద్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సత్తయ్య ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటయ్య, మిద్దె వెంకటయ్య, నక్క ఆంజనేయులు, నర్సింహ్మా, నాగన్న, శంకరయ్య, రాముడు, పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక సమావేశం

వీపనగండ్ల: ఉమ్మడి మండలానికి సంబంధించిన మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధిహామీ పథకం, మిషన్ భగీరథ పనుల పురోగతిపై సమీక్షించేందుకు ఈ నెల 3న ఉదయం 10 గంటలకు ఎంపీపీ లావణ్య ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వ హించనున్నట్లు ఎంపీడీవో సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆ యాశాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రవి

పాన్‌గల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రహదారుల నిర్మాణానికి అధిక నిధులను కేటాయించడం జరిగిందని ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ . ఇటీవలే వనపర్తి–కొల్లాపూర్, పెబ్బేర్ – కొల్లాపూర్ డబుల్‌లైన్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కాగా ఇదివరకే అన్ని గ్రామాలకు బీటీరోడ్లను ఏర్పాటు చేయడం,ఇంకా బీటీరోడ్లులేని గ్రామాలకు రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందన్నారు. బుసిరెడ్డిపల్లి–జమ్మాపూర్ గ్రామాల బీటీరోడ్డుకు రూ.2.5కోట్లు, బుసిరెడ్డిపల్లి–నాగరాలకు రూ.1కోటి, మాందాపూర్–కంబాళాపూర్, తండాలకు రూ.5కోట్లు,చిక్కేపల్లి–శాగాపూర్‌కు 1.5కోట్లు, శాగాపూర్–శాగాపూర్ తండాకు రూ.1.65కోట్లు,చందాపూర్–మల్లాయిపల్లి మీదుగా తాటిపాముల వరకు రూ.3.5కోట్లు,కేతేపల్లి స్టేజీనుంచి నిజామాబాద్, పాన్‌గల్ వరకు రూ.4కోట్లు మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు.బీటీరోడ్ల నిర్మాణానికిగాను నిధులు కేటాయించడంలో సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కోఆప్షన్ యూనిస్ఖాన్,రాంచందర్‌రావు,పసుపుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్

పంటపొలాలను రక్షించాలి



ఏఎస్ రంగస్వామికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మదనాపురం : మండల కేంద్రంలో పందుల బెడద ఎక్కువైందని గ్రామస్తులు, రైతులు పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యా దు చేశారు. మదనాపురం గ్రామంలో పందులు విపరీతంగా ఉన్నాయ ని, వ్యవసాయ పొలాలలో వరి, వేరుశనగ, పంటలను నాశనం చేస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులకు, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లకు విన్నవించడం జరిగిందని చెప్పారు. ఈ సంవత్సరం సరళాసాగర్ ప్రాజెక్టు కింద తెగుళ్లతో సగం పంటలు దెబ్బతినగా, పందుల బెడదతో 90శాతం పంటలో నష్టం చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎకరానికి 7,8 సంచులకంటే ఎక్కువ పంట పండలేదని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం సరళాసాగర్ చెరువు నీరు ఆదివారం వదలడంతో రైతులు తుకాలు పోయడానికి, చేనులు శిస్తు చేయడానికి బయపడు తున్నారని అన్నా రు. తమ చేనులకు రక్షణ కల్పిస్తూ, పందుల యజమానులు వాటిని ఒకే చోట పెంచడానికి వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని వినతిలో పేర్కొంటు ఏఎస్ రంగస్వామి, హెడ్‌కానిస్టేబుల్ సింహాచలానికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రవీందర్‌రెడ్డి, వెంకట్‌నారాయణ, సూరిబాబు, బాలకృష్ణ, హనుమాన్‌రావు, శంకర్‌బాబు, కొండన్న, వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.

కోటి లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం

కొత్తకోట : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో గల కోటి లింగేశ్వరదత్తా దేవస్థానంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా శివపార్వతుల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో ఆలయమంతా కిటకిటలాడింది. శివపార్వతుల కల్యాణం రోజే నూతన సంవత్సరం రావడంతో భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శేఖరయ్య, అర్చకులు అనిల్, అయ్యప్ప, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు అన్నదానం చేస్తున్న యువకులు

కొత్తకోట : కొత్తకోటకు చెందిన యువకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పెబ్బేర్ మండలం కంచిరావుపల్లిలో ఉన్న నీడ అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. యువకులు 2018 నూతన సంవత్సరాన్ని వృద్ధులతో జరుపుకోవడం సంతోషంగా ఉందని వారికి అన్నం, పండ్లు, స్వీట్లు తదితర వాటిని తీసుకెళ్లి ఇవ్వడం జరిగిందని యువకులు టిజి.మహేష్, నర్సింహారెడ్డి, బాలకృష్ణ, గిరి, వెంకటేష్, రాము, రాఘువేంద్ర, వెంకటేష్‌లు తెలిపారు. పండుగ పూట ఎలాంటి ఆదరణకు నోచుకోలేని వృద్ధులను పండుగ వాతావరణంలోకి తీసుకెళ్లేందుకు వారితో కలిసి భోజన పదార్థాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.



ఆత్మకూరు : కేక్‌ను కట్‌చేస్తున్న క్రిస్టియన్ సంఘ పెద్దలు



కొత్తకోట : కానాయపల్లి బెతస్థా ప్రార్థన మందిరంలో కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

క్రీస్తు బోధనలు అనుసరణీయం



కొత్తకోట : క్యాండిల్స్‌తో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని జర్మియ పేర్కొన్నారు. సోమవారం స్థా నిక బెత్లెహేమ్ చర్చిలో ఆయన ఆధ్వర్యం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలను విడనాడి కలసిమెలసి శాంతియుతంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన దిశగా కృషిచేసి విజయం సాధించాలన్నా రు. ఈ సందర్భంగా భక్తుల నడుమ ఆయ న ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శ్రీనివాసులు, రాములు, కుర్మయ్య, పరమేష్, నాగరాజు పాల్గొన్నారు.

చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు

కొత్తకోట : పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలోని చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంబీ సీయోను సంఘం, హెబ్రోను సంఘం అదే విధంగా మండలంలోని కానాయపల్లి, మిరాసిపల్లి, పాలెం, రాయినీపేట, పామాపూరం, రామకృష్ణాపురం, ముమ్మళ్లపల్లి, నాటవెల్లి తదితర గ్రామాల క్రైస్తవ మందిరాలలో 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు ఆదివారం సాయం త్రం నుంచి మధ్యరాత్రి 2గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ 2018 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. క్రైస్తవులు భక్తీ గీతాలు, వాక్య సందేశంతో నిమగ్నమై తమ భక్తిని చాటుకున్నారు. మధ్యరాత్రి 12గంటలకు చర్చీలలో క్యాండి ల్స్ వెలిగించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు.

ఫుల్ జోష్‌గా సాగిన..

న్యూ ఇయర్ వేడుకలు

- నృత్యాలతో అలరించిన యువత
- వారికి పోటీగా మహిళ లు, చిన్నారుల డ్యాన్సులు
- కట్టుదిట్టంగా పహారా నిర్వహించిన పోలీసులు



ఆత్మకూరు శివాజీనగర్‌లో కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న కాలనీవాసులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పట్టణంలో న్యూ ఇయర్ జోష్ హ్యాపీగా.. జాలీగా.. సాగింది. 2017 చివరి రోజు, 2018 మొదటి రోజైన ఆదివారాన్ని ప్రజలు ఫుల్ జోష్‌గా ఎంజాయ్ చేశారు. ఆదివారం రాత్రి పట్టణంలోని వివిధ కాలనీల్లో రాత్రి 9 గంటల నుంచి ఆరంభమైన వేడుకలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఆనందపు అంచులు తాకుతూ కుర్రకారు చేసిన నృత్యాలు ప్రతీ ఒక్కరికీ ఆనందాన్ని కలిగించాయి. ఆయా కాలనీల్లో యువకులు డీజే సౌండ్స్‌లను ఏర్పాటు చేసుకొని సంబురాలు చేసుకున్నారు. సరిగ్గా 12గంటలకు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ భారీగా పటాకులు కాల్చి, కేకులను కట్‌చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రతివీధిలో యువత సందడి, మహిళల బతుకమ్మ బొడ్డెమ్మలు, చిన్నారుల నృత్యాలు న్యూ ఇయర్ జోష్‌ను రెట్టింపు చేశాయి. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజు నేతృత్వంలో పోలీసులు కూడా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఎస్‌ఐ సీ.హెచ్. రాజు కేక్‌ను కట్‌చేసి వేడుకలకు జరుపుకున్నారు. ముందురోజు నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కఠినతరంగా అమలు చేస్తామంటూ పోలీసులు చేసిన ప్రచారాలకు ఎక్కువ శాతం మంది మద్యం ప్రియులు రోడ్లపై కనబడలేదు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి కేవలం 2 కేసులు నమోదు చేశారు. అక్కడక్కడా యువకుల మధ్య చిన్నచిన్న వివాదాలు జరిగినా పోలీసుల పహారాతో ఎలాంటి దుర్ఘటనలు తలెత్తకుండా కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా ముగిశాయి.

మదనాపురంలో..

మదనాపురం : ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకల్లో మండల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఉత్సాహంగా జరుపుకున్నారు. 2017పాత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ, 2018కొత్త సంవత్సరానికి ఆహ్వానం తెలుపుతూ యువకులు ఆనందోత్సవాలలో మునిగి తేలారు. పోలీస్ స్టేషన్ అవరణలో హెడ్‌కానిస్టేబుల్ సింహాచలం ఆధ్వర్యంలో సిబ్బంది కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఆత్మకూరు కుర్వవీధిలో యువతీయువకుల న్యూ ఇయర్ నృత్యాలు



అమరచింత : పోలీస్ స్టేషన్ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

రైతన్న సాగుకు కరెంట్ గోస తీరింది

- 24గంటల కరెంట్ సరఫరాతో కష్టాలు దూరం
- పంటలు పండేంత వరకు నీరందిస్తాం
- మోజర్ల పల్లెబసలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి : రైతు సాగుకు కరెంట్ గోస తీరిందని, 24 గంటల కరెంట్ సరఫరాతో రైతన్నకు కష్టాలు దూరమవ్వనున్నట్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మోజర్ల గ్రామంలో ఆయన పల్లెబస చేశారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు అవసరమున్నప్పుడు కరెంట్ వాడుకునేందుకు సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ అందించడం జరిగిందన్నారు. రైతుకు కావాల్సినప్పుడల్లా మోటర్లను ఆన్‌చేసి నీటిని వాడుకోవాలని, రెండు మూడు ఏళ్లలో భూగర్భ జలాలు పెరిగి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి, మ్యాన్‌వల్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. 24 గంటల కరెంట్ ఉండడం వల్ల రైతులు వ్యవసాయ పనులతో పాటు తమ సొంత పనులను కూడా చూసుకోవడానికి వీలుంటుందని అన్నారు. అదేవిధంగా కానాయపల్లి శంకరసముద్రం నుంచి కుడి కాలువకు మోటర్ల ద్వారా నీటిని అందించడం జరిగిందన్నారు. మోజర్ల గ్రామంలో శంకరసముద్రం నుంచి మోజర్ల చెరువులోకి వచ్చిన నీటితో దాదాపు 180 ఎకరాలు సాగులోకి వచ్చాయని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మోజర్ల గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సమన్వయకర్త జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మెగారెడ్డి, ఎంపీపీ దయాకర్, జెడ్పీటీసీ వేణుగోపాలకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీ సత్యారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు శివశంకర్, రామకృష్ణారెడ్డి, నాగన్న, జగదీశ్వర్‌రెడ్డి, సేనాపతి, నాగరాజు, రామేశ్వర్‌రెడ్డి, వేణు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి



నూతన సంబురం

- కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..
- ఉత్సాహంగా సాగిన వేడుకలు
- జనసంద్రమైన 'మయూరి'
- ఆలయాల్లో ప్రజల కిటకిట
- యువతీ యువకుల కేరింతలు..
- చిన్నారుల ఆట పాటలతో సందడే సందడి

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: కొత్త ఆశలు.. నూతన ఉత్సాహం .. వెల్లివిరిసిన ఆనందాల మధ్య కాల గమనంలో మరో సంవత్సరం అడుగిడింది. ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలు మిగిల్చిన 2017 సంవత్సరానికి ప్రజలంతా ఆదివారం అర్ధరాత్రి వీడ్కోలు పలికారు. వెంటనే నూతన సంవత్సరం 2018కి హర్షధ్వానాతో స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సంబురాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ముందుగానే సిద్ధమైన ప్రజలు అందుకోసం ఆసక్తిగా ఎదురు చూశారు. సాయంకాలానికి అవసరమైన కేక్‌లు, తదితర స్వీట్లను సిద్ధం చేసుకోవడంతో పాటు యువత పలు చోట్ల డీజేలు, డెక్కులను ఏర్పాటు చేసుకున్నారు. పలు వీధుల్లో పిల్లలు, యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన వెంటనే పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పటాకులు కాల్చి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం అడుగిడగానే ప్రతి ఒక్కరూ తమ తమ బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే పిల్లలు, మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి ఆలయాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, వేంకటేశ్వర ఆలయం, ఎల్లమ్మ దేవాలయం, పాత శివాలయంతోపాటు పలు ఆలయాలు ప్రజలతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం అన్నివిధాలా శుభాలను కలిగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ, కురుమూర్తి స్వామి, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ శివారులోని సాయిబాబ ఆలయాలకు సైతం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి వేలాది మంది ప్రజలు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం వేళ ఆనందంగా గడిపేందుకు పాలమూరు పట్టణ ప్రజలే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి జనం పెద్ద ఎత్తున మయూరీ నర్సరీకి తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడికి తరలివచ్చినజనం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి నూతన సంవత్సర సంబురాలను జరుపుకున్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రం లో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తదితర అధికారులకు ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కొనుగోలు కేంద్రాలు, పూల విక్రయ కేంద్రాలు రద్దీగా మారాయి. హైదరాబాదులోని గండిపేటలో ఉన్న ఫాంహౌజ్‌లో ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి అందే బాబయ్య తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




పార్కులో చిన్నారుల సందడి





12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవససరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)

1 మార్కు ప్రశ్నలు

1. క్రైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోపాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు


1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)



2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



శ్రీరంగాపురంలో స్వామివారి దర్శనం కోసం క్యూలో నిలిచిన భక్తులు

కొత్త సంవత్సరం..
భక్తి పారవశ్యం

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
దర్శనానికి బారులు తీరిన భక్తులు
భక్తజన సంద్రంగా మారిన పురవీధులు
రథోత్సవాన్ని తలపించిన నూతన సంవత్సరం వేడుకలు
రంగనాథస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



బాబా దర్శనం కోసం క్యూలో నిలిచిన భక్తులు



శ్రీరంగాపురంలో స్వామివారి దర్శనం కోసం క్యూలో నిలిచిన భక్తులు





శ్రీరంగాపూర్ : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని రంగనాథస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. 2017 నుంచి 2018 సంవత్సరంలోకి అడుగుపెడుతన్న తరుణంలో 2018 సంవత్సర జీవితకాలంలో సుఖ సంతోషాలతో, అనుకున్న విజయాలను సాధించాలని ప్రజలు కుటుంబ సమేతంగా రంగనాథస్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడితో రంగనాథస్వామి ఆలయ పరిసరాలు ఉత్సవాలను తలపించాయి. గోదాదేవి ఆలయం, కోనేరు నుంచి వాహనాలు బారులు తీరాయి. రెండో గోపురం బయటనుంచి గర్భగుడి వరకు భక్తులు దాదాపు మూడు గంటలు క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చినవారు ఆలయ ప్రాంగణంలో భోజనాలు చేశారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ: మండల ప్రజలు కొత్త సంవత్సరం మొదటి రోజును భక్తిపారవశ్యంతో సాయిబాబా మందిరంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మందిరంలో భక్తుల రద్దీ ఆరంభం కాగా రాత్రి 9 గంటల వరకు భక్తుల సందడి కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నిర్వాహకులు పర్యవేక్షించారు. జూరాల ఉన్నత పాఠశాల విద్యార్థులు దేవాలయంలో వాలంటీర్లుగా వ్యవహరించి భక్తుల రద్దీని అదుపుచేశారు. వివిధ రకాల దుకాణాలు మందిరం బయట వెలిశాయి. మధ్యాహ్నం భక్తుల రద్దీ అధికమవ్వడంతో అర్జిత సేవలను కూడా రద్దుచేసి సాధారణ దర్శనాలనే నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అధికార ప్రతినిధి కె. దయాకర్‌రెడ్డి బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సివిల్‌కోర్టు మెజిస్ట్రేట్ జీవన్ సూరజ్ సింగ్ సహితం బాబాను దర్శించి పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి దివాన్జీ ప్రభాకర్‌రావు, సభ్యులు సంతోష్‌కుమార్, సూరంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



















MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రాజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వనపర్తి

ntnews.com ntwanparthy.com

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు



నిరంజన్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

వనపర్తి నమస్తే తెలంగాణ : జిల్లాకేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు అర్ధరాత్రి నుంచే వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు . నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. సోమవారం ఉదయం టీఆర్ఎస్ నాయకులు, ప్రజలు, ఇతర అధికారులు పూలబొకేతో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఆయన నివాసగృహంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, ఎంపీపీ శంకర్‌నాయక్, ఆర్డీవో చంద్రారెడ్డి, గట్టుయాదవ్, మహానంది, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

మైహోంను ప్రారంభించిన నిరంజన్‌రెడ్డి



మైహోం ప్లానర్స్‌ను ప్రారంభిస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నమస్తే తెలంగాణ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మైహోం ప్లానర్స్ అండ్ బిల్డర్స్‌ను సోమవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా నిరంజన్‌రెడ్డిని నిర్వాహకులు పూలమాలతో సన్మానించారు. వనపర్తి పట్టణానికి చెందిన సివిల్ ఇంజినీర్ హకీం మైహోం ప్లానర్స్ అండ్ బిల్డర్స్‌ను వనపర్తిలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, కౌన్సిలర్ గట్టుయాదవ్, రాములుయాదవ్, టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు హర్షద్, అజీజ్‌ఖాన్, సాదత్, పాషా, రావూఫ్, అలీమ్, షఫీ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఖిల్లా డాక్టర్ మృతి





రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మహేష్‌రెడ్డి

ఖిల్లాఘణపురం : మండలకేంద్రంలోని ప్రభుత్వ దవఖానలో డాక్టర్‌గా పనిచేస్తున్న మహేష్‌రెడ్డి (30) రోడ్డుప్రమాదంలో మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం భూత్‌పూర్ సమీపంలో చోటుచేసుకున్నది.దవాఖాన సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త సంవత్సరం సందర్భంగా స్నేహితులతో కలసి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కారులో వెళ్తున్నారు. భూత్‌పూర్ సమీపంలో ప్రమాదం జరగడంతో తీవ్ర గాయాలైన మహేష్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ మండల నాయకలు మదన్‌మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, నరసింహరెడ్డిలు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అయ్యప్ప స్వాములకు ఇరుముడి



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖిల్లాఘణపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప, అంజనేయ మాలధారణ స్వాములు సోమవారం మండల కేంద్రంలోని శివాలయం దగ్గర పడి పూజను నిర్వహించారు. అనంతరం గురుస్వాములు బాలింగం, చెన్నయ్య ఇరుముడి కట్టి స్వాములను శబరిమళైకి సాగనంపారు. అనంతరం అయ్యప్ప, అంజనేయ స్వాములకు జడ్పీటీసీ రమేష్‌గౌడ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణంతో కాలనీ మార్మోగింది. కార్యక్రమంలో అంజనేయులుగౌడ్, రమేష్, నాగరాజు, కాశన్న, రాంరెడ్డి, తులసి, గ్రామస్తులు, ఉన్నారు.

కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి..



స్వామివారి దర్శనానికి దేవాలయంలో బారులు తీరిన భక్తులు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముగ్గులు వేస్తున్న మహిళలు

వనపర్తి సాంస్కృతికం : పాత సంవత్సరం 2017కు వీడ్కోలు పలుకుతూ కోటి ఆశలతో 2018కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 2018 సంవత్సరాంతం మంచి జరగాలని కుటుంబ సభ్యులతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతేక్య విందులు, వినోదాలతో యువతరం జోరుగా సందడి చేసింది. యువతులు , గృహిణులు ఇళ్ల ముంగిట రంగవళ్లులు వేశారు. ఆదివారం రాత్రి నుంచి పలు వీధుల్లో, చౌరస్తాలో వేడుకలు చేసుకున్నారు. పట్టణమంతా మోటారు సైకిళ్లతో ఊరేగింపు నిర్వహించి అర్ధరాత్రి పన్నెండు గంటలకు ఒకరికిఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయాల్లో సందడి..

నూతన సంవత్సరం పర్వదినం పురస్కరించుకొని సోమవారం వనపర్తి ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు రాక మొదలైంది. కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో భక్తులు బారులు తీరారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి : మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం ఆర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని మనిగిల్ల, దొడగుంటపల్లి, అల్వాల, మోజర్ల తదితర గ్రామాలలో యువకులు డప్పులు, డీజే సౌండ్‌లకు నృత్యాలు చేసుకుంటూ వేడుకలను జరుపుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ లెనిన్ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు. అదేవిదంగా సోమవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఆలయాల దగ్గర ప్రత్యేక పూజలు చేశారు.



జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటున్న భక్తులు

గోపాల్ పేటలో..

గోపాల్‌పేట : మండలంలోని అన్నిగ్రామాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంచుకొని, పటాకులు కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉదయాన్నే ఆడపడుచులు ఇంటి ఆవరణను రంగవల్లులతో నింపేశారు. ఉదయాన్నే పలు ఆలయాలలో భక్తుల పూజలు నిర్వహించారు. ఒకరి ఒకరు మిఠాయిలు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీపీ మల్లెపల్లి జానకిరాంరెడ్డి, వైస్‌ఎంపీపీ రాజేశ్వరీ, సింగిల్ విండో చైర్మన్ రఘురామారావు, మండల రైతు సమన్వయ సమితీ కోఆర్డి నేటర్ తిరుపతి యాదవ్, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి

-టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం : ప్రైవేట్ పాఠశాలలపై ఫీజుల నియంత్రణ కోసం నియమించిన ఆచార్య తిరుపతిరావు కమిటీ సూచనలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతియేట 10 శాతం వరకు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఫీజులు పెంచుకోవచ్చని కమిటీ సిఫారసు చేసిందన్నారు. డోనేషన్లు, ఆడ్మిషన్ ఫీజులు మొదలైనటువంటివి వసూలు చేయరాదని ఎప్పటి నుంచో ఉన్న కార్పొరేట్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు వాటిని యథేచ్ఛగా వసూలు చేస్తున్నాయని అన్నారు. యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ధరలలో పెరుగుదల అన్ని కలిపితే ప్రతియేట 15 నుంచి 20శాతం పెంపు ఉంటుందని ఆయన అన్నారు. మన దేశంలో, ఇతర రాష్ట్రాల్లో మూడేళ్లకోకసారి మాత్రమే రుసుము పెంపుదల అమలులో ఉందన్నారు. మన రాష్ట్రంలో మూడేళ్లకోకసారి ఫీజులు పెంపుదల చేయాలన్నారు. జీవో నంబర్ 91 ప్రకారం వసూలు చేసిన ఫీజుల్లో ఉపాధ్యాయ వేతనాల అభివృద్ధి, ఇతర ప్రయోజనాలకు ఎంత శాతం కేటాయించాలనే నిబంధన ఉండేదని, ఇప్పటి కమిటీ సూచనల మేరకు 70శాతం పైగా యథేచ్ఛగా వారే ఖర్చు చేసుకునే వీలుందన్నారు. ప్రభుత్వమే కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని తిరుపతిరావు కమిటీ సిఫారసులను బహిర్గతపరచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీపీఆర్‌టీయూ కార్యదర్శి రాయినపల్లి శ్రీనివాస్, వీరశేఖరరెడ్డి, శేఖర్‌రావు, రమేషాచారి, గసర్లు, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి

కొత్తకోట : టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని తెలుగు మహిళ అధ్యక్షురాలు సుధా నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా ఇంట్లో కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకుని 24గంటల కరెంట్‌ను ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధనపు ప్రధాన కార్యదర్శి పాపయ్యగారి మధుసూధన్‌రెడ్డి, కిషన్‌నాయక్, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, సత్తిరెడ్డి, సత్యంయాదవ్, ప్రేమదానం, చంద్రబాబు, శేఖర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సోమవారం పట్టణ కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసంలో కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధ్యక్షతనలో పార్టీ అంచెలంచెలుగా బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.జె.బాబు, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, బోయేజ్, సుభాష్ పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలను తీసుకెళ్లండి

వనపర్తి క్రైం : వివిధ కేసులలో వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలను తీసుకెళ్లాలని ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి వాహనదారులకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 లోగా వాహనాలను తీసుకెళ్లాలని చెప్పారు. లేకపోతే జిల్లా కేంద్రంలోని ఆర్‌టీవో కార్యాలయంలో వాహనాలను వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.

పేదలకు చేయూతనందించాలి

■ జేసీ సురేందర్‌కరణ్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ సురేందర్‌కరణ్

నాగర్‌కర్నూల్ రూరల్ : సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని జేసీ సురేందర్‌కరణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం వాసవిక్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్ పేదల కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మహిళలు కూడా సంఘం ఏర్పాటు చేసుకొని సేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేసీ సతీమణి, గాంధీ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మలత, వాసవీక్లబ్ అధ్యక్షుడు గంధం ప్రసాద్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి నవీన్, వనితాక్లబ్ అధ్యక్షురాలు గీత, కార్యదర్శి రాగదీప్తి, కోశాధికారి శిరీష, సీనియర్ సభ్యులు హకీం రాజేష్, వాస రమేష్, బాలాజీ, రాధాకృష్ణ, కౌన్సిలర్ బాదం రమేష్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్, ఆవోపా అధ్యక్షుడు రాధాకృష్ణ, కొత్ర బల్‌రాం, హరిబాబు, బాదం నరేందర్, కొండూరి కిరణ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

గట్టు : మాజీ ఎంపీటీసీ మాచర్లకు చెందిన బండల నాగప్ప (58) గుండెపోటుతో సోమవారం ఉదయం మరణించారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృదు స్వభావి అయిన నాగన్న 2006 నుంచి 2011వరకు ఆయన మాచర్ల ఎంపీటీసీగా ఉన్నారు. ఆయన మృతిపట్ల టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులను వారు పరామర్శించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆనంద్ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఆయన కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో ఉన్నారు. ఈయన మృతిపట్ల వైద్యసిబ్బంది వైద్యసిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

అయిజ : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నగరపంచాయతీలోని తిక్కవీరేశ్వర స్వామి, కట్టకింద తిమ్మప్ప స్వామి, భ్రమరాంభిక గుంతరామలింగేశ్వరస్వామి, దత్తసాయి ఆలయాలతో పాటు మండలంలోని ధన్వంతరి వేంకటేశ్వరస్వామి ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు. కొత్త ఏడాది శుభం జరగాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సాగుకు .. సబ్సిడీ యంత్రాలు

కలిగేట చేస్తున్న దృశ్యం



- కర్షకులకు సర్కార్ సాయం..
- జిల్లాకు 136 పెద్ద ట్రాక్టర్ల కేటాయింపు
- మరో 5 చిన్న ట్రాక్టర్లు
- ఒక్క ట్రాక్టర్‌కు రూ.3.50 లక్షల సబ్సిడీ
- మొత్తం రూ.8 కోట్లు మంజూరు
- వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యం
- వారం రోజుల్లో దరఖాస్తుల ప్రక్రియకు శ్రీకారం
- గత ఏడాదికంటే రెండింతలు పెరిగిన కేటాయింపులు



పంపిణీ చేసిన ట్రాక్టర్ నడుపుతున్న నిరంజన్ రెడ్డి



51



వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా జిల్లా రైతులకు సబ్సిడీపై యంత్రాలకు, పనిముట్ల పంపిణీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇందుకు 8 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు జిల్లాకు 136 పెద్దవి, 5 చిన్న ట్రాక్టర్లను కేటాయించింది. ట్రాక్టర్ల మంజూరులపై ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసే విధంగా వ్యవసాయశాఖను సమాయత్తం చేసింది. గత ఏడాదిలో కేవలం 43 ట్రాక్టర్లను మాత్రమే సబ్సిడీపై రైతులకు అందించడం జరిగింది. దీంతో ఎక్కువ మంది రైతులు దరఖాస్తులు చేసుకోవడంతో తక్కువ మందికి మాత్రమే ట్రాక్టర్లు అందాయి. గత ఏడాదికి పోల్చుకుంటే.. ఇప్పుడు సబ్సిడీ ట్రాక్టర్ల కేటాయింపులు మూడింతలు పెరిగినట్లయింది. ప్రస్తుతం 136 ట్రాక్టర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్సీ,ఎస్టీ రైతులకు 95 శాతం, ఇతర వర్గాలకు 50 శాతం రాయితీపై పరికరాలను పంపిణీ చేస్తున్నాయి.

ఒక్క ట్రాక్టరుకు 3.50 లక్షలు సబ్సిడీ..

రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న ఒక్కొక్క ట్రాక్టరుకు 3.50 లక్షల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. మిగిలిన సొమ్మును రైతు భరించుకోవాల్సి ఉంది. ట్రాక్టర్లతో పాటు ఇతర పనిముట్లను అనేకం సబ్సిడీపై ప్రభుత్వం అందించనుంది. వీటిలో పెద్ద ట్రాక్టర్లతో పాటు 5 చిన్న ట్రాక్టర్లను కూడా అందించ బోతున్నారు. ఈ లెక్కన మొత్తం 141ట్రాక్టర్లకు రూ.4 కోట్ల 84 లక్షల 75 వేల రూపాయలను సబ్సిడీ కింద కేటాయించింది. ఇంకాను ప్యాడి ట్రాన్స్‌ప్లానింగ్ , హార్వెస్టర్, ట్రాక్టర్ ఇంప్లిమెంట్స్, ప్లాంట్ ప్రొడక్షన్ ఎక్విప్‌మెంట్స్, పోస్టు హార్వెస్టర్ ఎక్విప్‌మెంట్స్, రోటేవేటర్స్, బ్రుష్ కట్టర్స్, పవర్ టిల్లర్స్, టార్పాలిన్స్, సోలార్ ఫంక్షన్స్ లాంటి వాటిని సబ్సిడీపై పంపిణీ చేసేందుకు అవకాశం కల్పించారు.

రెండింతలు పెరిగిన సబ్సిడీ ట్రాక్టర్లు..

వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యతనిస్తున్నది. ఇందుకు గత ఏడాదికంటే, ఈసారి రెండింతలు సబ్సిడీ ట్రాక్టర్లను జిల్లాకు పెంచడమే నిదర్శనం. సేద్యం లో ట్రాక్లర్ కీలకంగా మారింది. 75 శాతం పని నేడు సేద్యంలో ట్రాక్టర్ చేస్తుంది. అందుకే ప్రభుత్వం కూడా ఈ ప్రాధాన్యతను గుర్తించి ఎక్కువ కేటాయింపులు చేపట్టింది. ఇదిలా ఉంటే, ఎక్కువ సాగుబడులున్న జిల్లాలో కాస్తా సబ్సిడీ ట్రాక్టర్ల సంఖ్యను పెంచాలని సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి తీసుకెళ్లడంతో గతంలోకంటే ఎక్కువ మంది రైతులకు మేలు జరిగే అవకాశం కల్గింది. ఏకంగా 141 సబ్సిడీ ట్రాక్టర్లను నిరంజన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు చేయించారు.

మరో వారం రోజుల్లో దరఖాస్తులు..

రాయితీ ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ అనుబంధ పనిముట్లు కావాల్సిన రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. ఈ మేరకు మరోవారం రోజుల అనంతరం వ్యవసాయ అధికారులు ఓ ప్రకటనను జారీ చేస్తారు. ఈ పథకంలో రెండు రకాల పద్ధతులను ప్రభుత్వం అమలు చేస్తుంది. ట్రాక్టర్లకు సంబంధించి 85 ట్రాక్టర్లు ఎన్ఎస్‌పీ విధానంలో కలెక్టర్ ద్వారా అప్రోవల్ తీసుకుని అర్హతగల రైతులకు సబ్సిడీ ట్రాక్టర్ల ను అందిస్తారు. మిగిలిన మరో ట్రాక్టర్లకు నేరుగా సంబంధిత శాఖ మంత్రి ద్వారా ఎంపిక చేసిన వారికి అవకాశం కల్పిస్తారు.

సబ్సిడీతో రైతులకు మేలు



రైతులకు సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు, ఇతర పనిముట్లను అందివ్వడం మేలు చేస్తుంది. గత ఏడాది కంటే ఈసారి ప్రభుత్వం జిల్లాకు సబ్సిడీ ట్రాక్టర్ల సంఖ్యను పెంచడం ఎక్కువ మంది రైతులకు మేలు చేస్తుంది. పెద్ద, చిన్న ట్రాక్టర్లతోపాటు ఇతర వ్యవసాయ అనుబంధ యంత్రాలు, పనిముట్లు కూడా సబ్సిడీపై అందించబోతున్నాం. రైతులకు పూర్తి సమాచారాన్ని చేరవేసి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభిస్తాం. మరో వారం రోజుల్లో వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

- నూతన్ కుమార్, జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి, వనపర్తి



జిల్లా కేంద్రంలో గతేడాది పంపిణీ చేసిన ట్రాక్టర్లు (ఫైల్)

సర్కారు వైద్యంపై .. నమ్మకం



కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న జిల్లా వైద్యాధికారులు

- కేసీఆర్ కిట్‌తో.. సాధారణ ప్రసవాల రికార్డు
- ప్రభుత్వ వైద్యంపై నమ్మకం ఉంచిన రోగులు
- గత ఏడాది కంటే పెరిగిన ప్రసవాల సంఖ్య
- ఈ ఏడాదిలో ... 16691 ప్రసవాలు
- రోజుకు రోజు పెరుగుతున్న వోపీ సంఖ్య
- అనునిత్యం అందుబాటులో వైద్యులు, సిబ్బంది



మానవపాడులో కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న వైద్యులు

మానవపాడు : కాలికి గాయం అయినా, కంటికి నొప్పి వచ్చినా, ఒళ్లు నొప్పి వచ్చినా వెంటనే ప్రైవేట్ దవాఖానలకు వెళ్తున్నారు. ఇక కాన్పుల కోసమైతే తప్ప ప్రైవేట్ దవాఖానకే వెళ్లేది.. సర్కారు దవాఖానలో అరకొర సౌకర్యాలు, సకాలంలో స్పందించని వైద్యులు తదితర సమస్యల వల్ల ప్రభుత్వ దవాఖానలకు అంటేనే జనం వెళ్లేవారుకాదు.. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది..ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ దవాఖానల్లో సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా, వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తూ, సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తు న్నారు.. మరీ ముఖ్యంగా ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పెరిగేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.. అందులో భాగంగా కేసీఆర్ కిట్.. ఈ కిట్ వల్ల ఇప్పటి వరకు ప్రభుత్వ దవాఖానల ముఖం చూడని వారంతా వరుసకడుతున్నారు.. ఓపీ సంఖ్యతోపాటు, ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందని వైద్యులు తెలుపుతున్నారు.

ప్రభుత్వం గతేడాది జూన్ 2వ తేదీన కేసీఆర్ కిట్టు పథకం ప్రవేశపెట్టింది. దీంతో రోజుకు రోజుకు ప్రసవాల రికార్డు పెరుగుతోంది. సాధారణ ప్రసవాలు అంటే భయపడే గర్భిణులు ప్రైవేటు ఎందుకు అని నేరుగా సర్కారు దవాఖాన లకే వస్తున్నారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన ఏడు నెలలకే జిల్లా వ్యాప్తంగా 2170 కేసీఆర్ కిట్లు అందించారు. మరి కొందరు గర్భిణులు సాధార ణ ప్రసవాలు సైతం దవాఖానలకే వస్తున్నారు. కేసీఆర్ కిట్టు ప్రవేశపెట్టక ముందు ఈ సంఖ్య చాలా తక్కువ. కిట్టు అందించడమే కాకుండా ప్రసవం తరువాత రెండు రోజులు వైద్యుల పర్యవేక్షణ ఉంచుకుని వైద పరీక్షలు నిర్వహిస్తారు. జననీ సురక్ష యోజన పథకం కింద వెయ్యి పారి తోషికాన్ని అందిస్తున్నారు.కేసీఆర్ కిట్ ద్వారా ప్రతి గర్భిణికి రూ.12వేల చొప్పున మూడు విడతలుగా ఆర్థిక సహాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ప్రసవం అనంతరం తల్లీబిడ్డ రక్షణ కోసం ప్రభుత్వం జల్లాకు మాతాశిశు సంరక్షణ కేంద్రం మంజూరు చేసింది. ఈ కారణాల వల్ల రోజు రోజుకు ప్రభుత్వ దవాఖానలకు ప్రసవాల కోసం వస్తున్న వారి సంఖ్యపెరుగుతోంది. ప్రభుత్వ దవాఖానల్లో సరైన సిబ్బందిని ఏర్పాటు చేసి చికిత్స చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సక్సెస్ అయ్యింది. కేసీఆర్ కిట్‌తో మరింత ఓపీ పెరిగింది.

ఈ ఏడాది ప్రసవాలు ఇలా...

గద్వాల దవాఖాన పరిధిలో 8809, ఉప్పేరు 925, ధరూర్ 819, మల్దకల్ 760, గట్టు 1237, అయిజ 1308, ఇటిక్యాల 703, మానవపాడు 692, అలంపూర్(క్యాతురు) 507, వడ్డేపల్లి 948 ప్రసవాలు జరిగాయి.

ప్రసవానికి ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

గర్భిణులు ప్రసవానికి 3 నెలలు ముందుగా దవాఖానలో పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గర్భిణిగా ఉన్నప్పుడే కేసీఆర్ కిట్ ద్వారా నగదు గర్భిణీ బ్యాంక్ ఖాతాలో రూ.3వేలు జమ అవుతాయి. రెండో విడత ప్రసవం అయిన వారంలో ఆడ బిడ్డ అయితే నగదు రూ.5వేలు, మగ బిడ్డ అయితేనగదురూ.4వేలుజమఅవుతాయి. మూడో విడత బిడ్డకు 5 నెలల ఇంజక్షన్ చేయించిన తరువాత నగదు రూ.3వేలు జమ చేస్తారు. నాలుగో విడత 9నెలల ఇంజక్షన్ తరువాత నగదు రూ.2వేలు జమ చేస్తారు.

భయం పోయింది



ప్రభుత్వ దవాఖానలో కాన్పు అంటే మొదట భయంగా ఉండేది. గతంలో ఎవరూ పట్టించుకోరని మా చుట్టుపక్కల ఇండ్ల వారు చెప్పేవారు. కానీ, దవాఖానలో ఎలాంటి భయమూ లేకుండా ప్రసవం జరిగింది. రెండు రోజులపాటు దవాఖానలోనే ఉండి చికిత్స అనంతరం ఇంటికి పంపారు. పూర్తి నమ్మకం పెరిగింది.

– మాధవి బాలింత, కంచుపాడు

కాన్పు అంటే అప్ప చేసేవాళ్లం



గతంలో గర్భిణి ఉందంటే కుటుంబ సభ్యులు ఎంత ఖర్చువస్తుందో అని భయపడి అప్పులు చేసేవాళ్లు. అందులో సిజేరియన్ చేయించాల్సి వస్తే మరింత అప్పు అయ్యేది. ప్రస్తుతం ప్రభుత్వ దవాఖానలో కాన్పు చేసి కేసీఆర్ కిట్ తోపాటు డబ్బును అందించడం సంతోషంగా ఉంది. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నది.

– లక్ష్మీపార్వతి బాలింత, అమరవాయి

ఓపీ పెరిగింది



గతంలో కంటే కీసీఆర్ కిట్ తరువాత ప్రభుత్వ దవాఖానలో ఓపీ పెరిగింది. గ్రామాల్లోని గర్భిణులకు కొందరు భయం వచ్చేవిధంగా మాటలు చెప్పడంతోనే ప్రైవేటు దవాకనాలను సంప్రదించేవారు. వేలకు వేలు డబ్బు ఖర్చు చేసుకునేవారు. ప్రతి రోగికి చికిత్స చేయించే సదుపాయం ప్రభుత్వ దవాఖానలో ఉంది.

– రోజారాణి వైద్యురాలు, మానవపాడు

భక్తులతో ఆలయాలు కిటకిట



అలంపూర్ : ఆలయంలో భక్తులు

అలంపూర్,నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం జనవరి 01 వ తేదీని పురస్కరించుకుని భక్తులు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.కొత్త సంవత్సరాన్ని పండగలా జరుపుకున్నారు. స్వామి వారి అమ్మ వారి ఆలయాల్లో అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చన మొదలగు పూజలు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లోని పురావస్తు శాఖ మ్యూజియంలోని శిల్పాలను, శాసనాలను తిలకించారు. కొంతమంది భక్తులు నాగ కన్యల భావి సమీపంలోని జోగుళాంబ సహిత బాలబ్రహ్మేశ్వరులను దర్శించుకున్నారు. తుం గభద్రా నదిలో పుట్టీల్లో జలవిహారం చేశారు. .

ఆలయంలో చీరల వేలం

పట్టణంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన చీరల వేలంలో 246 చీరలకు 46,360 రూపాయలు ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో గురురాజా,ఆలయ పాలక మండలి చైర్మన్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఆలయంలో భక్తులు ఎక్కువగా ఉండటంతో ఆలయ నిర్వాహకులు రెండు వరుసల క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. శీఘ్ర దర్శనం,సర్వ దర్శనం ఏర్పాటు చేశారు.



ఇటిక్యాల : ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



ఇటిక్యాల : బీచుపల్లి క్షేత్రంలో కిక్కిరిసిన భక్తులు

ఇటిక్యాలలో..

ఇటిక్యాల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం పవిత్ర బీచుపల్లి క్షేత్రంలోని ఆలయాల్లో భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుంచే భక్తులు క్షేత్రానికి విచ్చేసి పావన కృష్ణానదిలో పుణ్యస్నానమాచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. భక్తుల రాకను పురస్కరించుకొని ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లును చేసింది.

2018 అభివృద్ధి సంవత్సరంగా

గుర్తింపు పొందాలి

- అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న నాయకులు



పుష్పగుచ్ఛం అందజేసి నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీస్ సిబ్బంది



నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : 2018 నూతన సంవత్సరం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుక పోవాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ సంవత్సరం అభివృద్ధి సంవత్సరంగా గుర్తింపు పొందాలని ఆయన అకాక్షించారు.గత ఏడాది అనుభవాలను నెమరు వేసుకుంటూ మరింత ఉత్సాహంతో ముందుకు పోవాలని ఆయన సూచించారు. సోమవారం జనవరి 1, 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిరంజన్‌రెడ్డి గృహంలో అభిమానులు. .నాయకుల మధ్య కేక్ కట్ సంబురాలు జరపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే మరింత ఎక్కు వగా ప్రజలకు ఈ నూతన సంవత్సరం వనరులను..వసతుల కల్పనలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ప్రతి మనిషి అభివృద్ధిని కోరుకుంటూ ముందుకు సాగాలని, ఉన్న అవకాశాలను ఉపయోగించు కుంటూనే, కొత్త అంశాలపై దృష్టి పెట్టి మార్పు కోసం ప్రయత్నించాల న్నారు. ప్రధానంగా సాగునీటి కల్పనలతోపాటు, ఇతర అన్ని రంగా ల్లోను రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు. గడచిన రెండేళ్లుగా సాగునీటి రంగంలో వాటి ఫలితాలను సహితం ప్రజలు అందుకుంటున్నారని చెప్పారు. మున్ముం దు మరిన్ని సాగునీటి సౌకర్యాలతో నియోజకవర్గంలో వ్యవసాయ సాగుబడులు వినియోగంలోకి రాబోతున్నాయని నిరంజన్‌రెడ్డి అశా భావం వ్యక్తం చేశారు. అవకాశం ఉన్న ప్రతి పల్లెకు..ప్రతి ఎకరాకు నీరుపారించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. రైతులకు నిరంతరాయంగా 24 గంటల కరెంటును సీఎం కేసీఆర్ సాహసోపే తంగా అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయంతోపాటు ఇతర అన్ని రంగాలకు కూడా నిరంతర విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఇలా తొందరలోనే 3ఏళ్ల కొత్త రాష్ట్రంలో 24 గంటల త్రీ ఫేస్ కరెంట్‌ను ఇస్తారని ఎవరు ఊహించలేదన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం అభివృద్ధి ప్రణాళికలతో ముఖ్యమంత్రి ధైర్యంగా ముందుకు సాగుతున్నారని, ఇందుకు ప్రజలు సహితం సీఎంకు బాసటగా నిలవా లని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేశ్ గౌడ్, జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు మాణిక్యం, నాయకులు లోకనాథ్ రెడ్డి, బి.వెంకట్రావు, బీచుపల్లి యాదవ్, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, మన్యం యాదవ్, సురేందర్ రెడ్డి, కురుమూర్తి, న్యాయవాదులు చంద్రశేఖర్ రావు, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

కోనసీమను తలపిస్తున్న పాలమూరు

- దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం రైతులకు 24 గంటల కరెంటు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద మోటరు ప్రారంభం



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండిగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను మూడున్నరేళ్లలో పూర్తిచేసి, అవిభక్త పాలమూరు జిల్లాలో 7.50లక్షల ఎకరాల్లో పచ్చని పంటలతో కోనసీమను తలపిస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద పంపుహౌస్, కనెక్షన్‌వెల్‌ను పరిశీలించిన అనంతరం మోటరును ఆన్‌చేసి నీటి పంపింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడే మంత్రి విలేకర్లతో మాట్లాడారు. తరతరాలుగా ఆవేదనకు గురై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు దేశ చరిత్రలో ఏ సీఎం చేయని సాహసం సీఎం కేసీఆర్ చేసి రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించారన్నారు. గతం లో రైతుల బోర్లు, బావులను అద్దెకు తీ సుకొని ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా జరిగేదని వాటి బిల్లుల మంజూరు కోసం కాంట్రాక్టర్లు పడిన కష్టాలు అంతాఇంతా కాదన్నారు. ఎవరి ఊహలకు అందని విధంగా సీఎం కేసీఆర్ ప్ర తిష్టాత్మకంగా తీసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతి ఇంటి నట్టింట్లోకి రక్షిత తాగునీటిని అందించనున్న ట్లు ఆయన తెలిపారు. అవిభక్త పాలమూరు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలోని 22వేల గ్రామాలకు తాగునీరు అందించటానికి 1050 వేల కిమీ మేర పైపులైన్ ద్వారా రక్షిత నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు. ఎల్లూరు మిషన్‌భగీరథ సెగ్మెంటు నుంచి 50లక్షల మందికి రక్షిత తాగునీరు అలాగే పరిశ్రమలకు నీటి వసతి అందించటం జరుగుతున్నదన్నారు. గతంలో చాలా మంది సీఎంలు నిరంతర విద్యుత్ అందిస్తామని చెప్పి విఫలమయ్యారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటంతో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయ, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల బీడు పొలాలు పచ్చని పంటలతో కళకళలాడతా యన్నారు. అంతకుముందు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చెర్మన్ ఎగ్బాల్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, నాయకులు మహేష్, స్వామి, రహీం, బాలు, జాఫర్, చంద్రశేఖశెట్టి, నరసింహ్మా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మోటరును ఆన్ చేస్తున్న మంత్రి జూపల్లి

రంగనాథ స్వామివారిని దర్శించుకున్న సింగిరెడ్డి వసంతి



రంగనాథస్వామి ఆలయం ఆవరణలో నిరంజన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

శ్రీరంగాపూర్ : 2018 నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భార్య సింగిరెడ్డి వసంతి తన కుటుంబ సభ్యులతో కలిసి రంగనాథస్వామిని దర్శించకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయానికి భక్తుల తాకిడి ఈ సంవత్సరం ఎక్కువగా ఉందని, రంగనాథస్వామి రథోత్సవానికి వచ్చినట్లు భక్తులు ఆలయానికి పోటెత్తారన్నారు. రోజురోజుకి శ్రీరంగాపూర్ రంగనాథస్వామి ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్నదని, పోలీసులు, ఆలయ సిబ్బంది ఏర్పాట్ల నిర్లక్ష్యంతో భక్తులు కొంచెం ఇబ్బందులు పడ్డారని, ఇకముందు ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు సింగిల్ విండోచైర్మెన్ గౌని కోదండరాం రెడ్డి, నా యకులు పృధ్వీరాజు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.